# దక్షిణం వైపు వాటా

బాసూ ప్రసాద్

నేను కాలపురుషుణ్ణి, టీవీ మహాభారతంలో మీకు పరిచయమయ్యాను కదూ. నా నిరంతర సంచారంలో అనేక దేశాలూ, ప్రదేశాలూ చూస్తుంటాను. కానీ అదిగో ఆ ఇంటి దక్షిణం వైపు వాటా ఆకట్టుకున్నట్టు నన్ను మరేదీ ఆకట్టుకోలేదు.

ఆ పాతకాలం ఇంటివి ఇంటాయన ముక్కలు చెక్కలుగా చీల్చి సగం గోడలు, చెక్క పార్టిషన్లు, ఏస్బెస్టాసు షీట్లు, తడికలు వగైరా సరంజామా సహాయంతో ఎనిమిది వాటాల 'కాంప్లెక్సు'గా తీర్చి దిద్దాడు. ఎవరినీ గట్టిగా ఓ ఏడాది కూడా అద్దెకుండనివ్వడు.


అద్దెలు పెంచుకుంటూ పోతుంటాడు కానీ తలుపులకు కన్నాలు మూయించడు; గడియలు వేయించడు; బాత్‌రూమ్ పైకప్పులు అమర్చడు; అందువల్ల ఆ రంధ్రాల ద్వారా పక్కింటి అందాల్ని కళ్ళతో జుర్రేవాళ్ళూ, రతి కూజితాలను చెవులతో ఆస్వాదించే వాళ్ళూ, బైనాక్యులర్స్ ద్వారా దూరాన్ని అధిగమించేవాళ్ళూ, పొట్టి గోడలు దుమికి దూరాన్ని దగ్గర చేసుకునే వాళ్ళూ, గడియల్ని పుల్లలతో ఎత్తేసే వాళ్ళూ– ఇటువంటి ఉత్సాహవంతులు, మదనారాధకులు అన్ని వాటాల్లోనూ వస్తుంటారు, ఉంటూంటారు, పోతూంటారు.

కానీ అదిగో ఆ దక్షిణం వైపు వాటా మాత్రం దక్షిణ నాయకులకూ, దక్షత కలిగిన నాయకులకూ వస్నెకెక్కింది. ప్రతీ ఆర్నెల్లకూ ఒకసారి ఆ వాటాకేసి తొంగి చూసినప్పుడల్లా కొత్త మనుష్యులూ, కొత్త సమస్యలూ, కొత్త పరిష్కారాలు కనబడతాయి.

రెండున్నర గదుల వాటా అది. ముందు గది, మధ్యలో పడగ్గది, చివర చిన్న వంటగది. బాత్‌రూమ్ మరో రెండు వాటాల వాళ్ళతో కలిపి ఉమ్మడిగా వాడుకొంటారు. దీనిలోకి దిగే వాళ్ళందరూ మధ్యతరగతి వాళ్ళే. మిగతా సమస్యలతో బాటూ శృంగారపరమైన సమస్యలూ ఉన్నాయి వాళ్ళకి– ఆగండాగండి– ఆరోగ్యానికి సంబంధించిన శృంగార సమస్యలు కావవి– పక్కింటి వాళ్ళతో, భర్తతో, భార్యతో, పిల్లలతో రకరకాల సెక్స్ ఓరియెంటెడ్ చికాకులు ఎదుర్కొంటుంటారు వాళ్ళు. వాళ్ళ పరిధిలోనే పరిష్కారాలు వెదుక్కొంటుంటారు.


ఆర్నెల్లకోసారి నేను వచ్చి చూసి అప్పటికి అద్దెకుంటున్న మనుష్యుల గురించి, వాళ్ళు ఎదుర్కొంటున్న చిక్కుముడి గురించి దాన్ని వాళ్ళు విప్పిన విధానం గురించి చెప్తుంటాను. సరేనా?

ముందుగా రమణి కథ–



రమణికి ముచ్చెమటలు పోసాయి. కొద్ది క్షణాల క్రితం వెనక తలుపు చిన్నగా తీసిన చప్పుడు అయినప్పుడు 'దొంగ' అనుకుని అరవబోయి, నోరు పెగలక ఊరకుండిపోయింది. ఇంత అర్ధరాత్రి వేళ దొంగ కాక ఇంకెవరు వస్తారనుకొంది. కానీ తను పడుకున్న గది తలుపు కూడా మెల్లిగా తెరచుకుని పిల్లిలా అడుగులు వేసుకుంటూ తన మంచం క్రిందే వాడు దూరడంతో గుండె ఆగిపోయింది. అందులోనూ ఆ వచ్చిన వాడు ఎదురింటి మేడగదిలో ఉండే స్టూడెంటు కుర్రాడని గ్రహించడంతో అతనొచ్చిన పని కూడా స్ఫురించి భయవిహ్వలురాలైంది.

ఆ కుర్రాడు ఆ గదిలో చేరిన రెండు మూడు నెలలుగా తనకేసి ఆశగా, ఆబగా చూస్తూండడం, ఒకటి రెండుసార్లు సైగలు చేయడం చూసినా ఏదో కుర్రతనపు చేష్టలని సరిపెట్టుకుంది కానీ ఆయన ఊళ్ళో లేని సమయం చూసి గదిలోకి దూరతాడని అనుకోలేదు. ఇప్పుడెలాగ? గట్టిగా అరుస్తే పక్క వాటాలో వాళ్ళు లేచి వస్తారు. కానీ తను నలుగురి నోట్లోనూ పడదూ? తనే ఆ అబ్బాయిని పిలిపించావని ఎవరైనా అంటే? అతను లోపలికి ఎలా రాగలిగేడన్న ప్రశ్న వస్తుంది ముందు.



ఛ, వంటింటి తలుపు గడియ సరిగ్గా లేదు బాగు చేయించమని ఎన్నిసార్లు చెప్పినా ఆయన వినలేదు– 'ఇంకెంత, క్వార్టర్స్‌కి మారిపోతాంగా'– అంటూ! రోజూ నిద్రపోయే ముందు ఆయనే గడియకడ్డంగా అట్లకాడ పెట్టి వచ్చేవారు. అలవాటు లేక ఈ రోజు తను అది పెట్టడం మర్చిపోయింది. ఈ కుర్రాడు ఏదో పుల్ల పెట్టి ఆ గడియ ఎత్తేసి నట్టున్నాడు. ఈ గదిలోంచి పరిగెత్తుకెళ్ళి ముందు గదిలో తలుపు వేసేసుకుంటే... వీడొచ్చి తలుపు గుద్దడు కదా. ఆవేశంలో ఉన్న కుర్రాడు ముందూ వెనకా చూడకుండా ఎంతకైనా తెగిస్తాడు.

కానీ కట్నం లేకుండా పెళ్ళి కావడానికి కారణమైన తన అందమే, ఇప్పుడు తనకు శత్రువైంది. అసలే అనుమానం మనిషి ఏదైనా యాగీ అయితే తన నిర్దోషిత్వం నమ్మరు. ఈ ఒక్క రాత్రీ ప్రశాంతంగా గడిచిపోతే ఎంత బాగుండేది! రేపు ఉదయమే ఆయన క్యాంప్ నుంచి వచ్చేస్తారు. నాలుగు రోజుల్లో క్వార్టర్స్‌కి మారిపోతాం. ఈ కుర్రాడి పీడ విరగడయిపోతుంది. కానీ ఈ రాత్రి గడిచేదెలా?

అంత ఉక్కలోనూ రమణికి వణుకు పుట్టుకొచ్చింది.


మంచం కింద కుర్రాడు కదులుతున్నాడు. తను నిద్రపోతోందని అనుకున్నాడులా ఉంది. సమయం చూసి బయటకు వస్తాడేమో. బహుశా ప్రేమ వ్యవహారాల్లో అనుభవం ఉండి ఉండదు. లేకపోతే ఇంత అనాలోచితంగా, అల్లరిపడేట్లా వచ్చివుండడు. క్షణికావేశం వల్ల వచ్చిన తెగింపే గానీ స్వతహాగా ధైర్యవంతుడు కాదేమో.

తన శరీరం మైల పడకుండా ఆ కుర్రాడి బారి నుండి ఈ రాత్రి తప్పించుకోవడం ఎలా?

* * *

మంచం క్రింద పడుకున్న రఘుకు అసహనంగా ఉంది. ఎప్పుడెప్పుడు బయటపడి రమణిని చేరదామా అని ఉంది. కానీ హఠాత్తుగా ఎదురుపడితే, నిద్ర లేపితే దొంగనుకుని కేకలు పెడితే నానా గలభా అవుతుంది. నెమ్మదిగా లేపి, తనను గుర్తుపట్టేట్లా చేస్తే ముందు బెట్టు చేసినా తర్వాత లొంగిపోతుంది. ఇలాంటి వ్యవహారాల్లో తల పండిన ఆనంద్ మాట కొట్టేయడానికి లేదు. అబ్బ రమణితో పొందు... ఒళ్ళు జివ్వుమంది.

తను వచ్చి పది నిమిషాలయి ఉంటుంది. చీకటికి కళ్ళు బాగా అలవాటు పడ్డాయి. మధ్యతరగతి బెడ్‌రూమ్ లాగానే ఉంది. పెట్టెలూ, వాటిపై పరుపులూ, మాసిన బట్టల పెట్టే, చిన్న అద్దాల బీరువా.



ఇంతలో రమణికి ఉక్క ఎక్కు వయినట్లుంది. వంటింట్లోకి వెళ్ళి ఓ గిన్నెతో నీళ్ళు తెచ్చుకుంది. డ్రెస్సింగు టేబుల్ మీద ఆ గిన్నె పెట్టుకుని ఓ గుడ్డ అందులో ముంచి స్టూల్ మీద కూర్చుని 'ఉస్, ఉస్' అనుకుంటూ ఒళ్ళు రుద్దుకుంటుంది.

డ్రెస్సింగ్ టేబుల్ మాత్రం కొత్తగా ఉంది. పెళ్ళిలో స్టాఫ్ బహుమతిగా ఇచ్చారేమో! తనకు మంచం క్రింద నుండి డ్రెస్సింగ్ టేబుల్, స్టూలూ, అద్దంలో కొంత భాగం కనబడుతున్నాయి. అద్దంలో రమణి పాదాలు కనబడుతున్నాయి.

అంతలో 'అబ్బ, వెధవ ఉక్క' అంటూ రమణి పక్క మీద నుండి లేచింది. దిగి డ్రెస్సింగ్ స్టూలు రూముకి మధ్యగా ఫాను కిందకి లాక్కుని కూచుని 'ఉస్, ఉస్' అంటూ పైటతో విసురుకొంటూంది. తనకు మోకాళ్ళ వరకూ కనబడుతున్నాయి. పాదాలు తెల్లగా మెరిసిపోతు న్నాయి. జుట్టు కిందకు వాల్చేసి మెడమీద గాలి తగిలేట్లా వంగిందేమో జుట్టు కనబడుతోంది– ఒత్తుగా; ఆ జుట్టులో మొహం దూర్చి పడుకుంటే ఎంత బాగుంటుందో! పైట నేల మీద పడి ఉంది. కొద్దిగా ముందుకు జరిగి తల ఎత్తి చూస్తే కానీ ఆమె వక్షం కనబడదు.

కొద్దిసేపు తటపటాయించి, ధైర్యం చిక్కబట్టు కుని, ఊపిరి బిగబట్టి నెమ్మదిగా మంచం నీడపడే భాగంలోకి ప్రాకాడు. మొహం అటు తిప్పకుని ఉందేమో, తల ఎత్తి చూడగానే బరువైన ఆమె జాకెట్టులో సగ భాగం మాత్రమే కనబడింది. దాన్ని బట్టే అంచనా వేయవచ్చు, ఆమె రొమ్ముల పరువమూ, పరిమాణమూ. జాకెట్టుకూ, చీరకు మధ్య కనబడుతున్న ఆమె చదునైన పొట్టా, వీపూ, బెడ్‌రూమ్ లైట్ కాంతిలో మెరుస్తుంటే చేతితో నిమరాలనిపించింది. కానీ తమాయించు కున్నాడు. ఆమె నిద్రపోతుండగా చల్లగా పక్కలో చేరి ఒడిసిపట్టి, నోటిమీద చెయ్యి వేసి అదిమిపట్టి అప్పుడు లేపితే ముందు కంగారుపడినా తరువాత తనెవరో గుర్తించి ఒప్పకుంటుంది. మెలకువగా వున్నప్పుడు ఎదురుపడితే కంగారుగా కేకలు వేయ వచ్చు. వచ్చిన పని కాకపోవడంతో పాటు ఊళ్ళో అవమానం కూడాను.

ఇంతలో రమణికి ఉక్క ఎక్కువయినట్లుంది. వంటింట్లోకి వెళ్ళి ఓ గిన్నెతో నీళ్ళు తెచ్చుకుంది. డ్రెస్సింగు టేబుల్ మీద ఆ గిన్నె పెట్టుకుని ఓ గుడ్డ అందులో ముంచి స్ట్యూల్ మీద కూర్చుని 'ఉస్, ఉస్' అనుకుంటూ ఒళ్ళు రుద్దుకుంటోంది. ఆమె డ్రెస్సింగు టేబుల్ ఎదుట కూచోడం తన అదృష్టమే అయింది. తన స్థానంలో కదలకుండా పడుకునే ఆమె అందాలు తనివితీరా అద్దంలో చూడవచ్చు. రమణి చేతులూ, ముఖమూ, పొట్ట తుడుచుకున్నాక, నెమ్మదిగా చీర విప్పేసి పక్కన పెట్టె మీద పడేసింది. రఘు ఉత్సాహం పెరిగింది. ఆమె లంగా బొందు వద్ద వున్న ఖాళీ జాగాలోకి చూశాడు. చీకట్లో కొద్దిగానైనా ఆమె పొత్తికడుపు కనబడింది. రఘు ఊహలు పురివిప్పకున్నాయి.

రమణి లంగా మోకాళ్ళ దాకా ఎత్తి నెమ్మదిగా తడిగుడ్డతో ఆమె పిక్కలూ, మోకాళ్ళు తుడుచు కుంటోంది. ఒక్క వెంట్రుక కూడా లేకుండా పాలరాతిలా ఉన్న ఆమె శరీరం రఘుకు గగుర్పాటు కలిగించింది. లంగా ఎత్తడంలో ఆమె తొడల్లో కొంత భాగం కనబడీ, కనబడక రఘు ఉత్సుకతను మరింత పెంచింది. తరువాత రమణి జాకెట్టు, బ్రాసరీ విడిచేసి క్రింద పడేసింది. తన ఛాతీ కూడా తడి గుడ్డతో తుడుచుకుంటోంది కాబోలు, రఘుకి ఛాతీ ఏమీ కనబడలేదు. బయటకు తల పెట్టి చూడడానికి ధైర్యం చాలటం లేదు, కానీ ఆరాటం నిలువనివ్వటం లేదు.

ఇంతటి అందాన్ని చూసే భాగ్యాన్ని ఎంత బుద్ధిహీనుడైనా జారవిడుచుకోడు. ఏమైతే అది అయ్యింది , జాగ్రత్తగా మంచం బైటకు తలపెట్టి రమణి పై భాగం కేసి దృష్టి సారించేడు. అతని రక్తం అతి వేగంగా ప్రవహించసాగింది. ఫ్రెండ్స్ గదుల్లో పడి వుండే నగ్నచిత్రాలు చాలా చూశాడు కానీ, ఇప్పడు తన కళ్ళెదుట ఉన్న దృశ్యమే వేరు. రమణి చేతులెత్తి చేతి వేళ్ళ నుండి బాహుమూలాలు దాకా తడిగుడ్డతో నెమ్మదిగా రాసుకుంటోంది. బంతుల్లాంటి ఆమె వక్షోజాలు రెండూ నగ్నంగా, రా రమ్మని పిలుస్తూన్నట్టు ఊగుతూ కన్పిస్తున్నాయి. శంఖం లాంటి ఆమె మెడ నుండి లోతైన ఆమె నాభి దాకా గీసినట్టున్న రేఖ ఆ రొమ్ముల మధ్య నలిగిపోయినట్లుంది. ఆమె తన స్తనా లను గుడ్డతో ఒత్తుకుంటూన్నప్పడు 'ఆ గుడ్డ తనే అయితే ఎంత బాగుండును' అన్న ఊహ వచ్చి రఘు పులకరించిపోయాడు.

ఆమెను పూర్తిగా నగ్నంగా చూడాలన్న కోరిక రఘును ముంచెత్తింది. కానీ రమణి ఏమాత్రం తొందర లేకుండా ఆ గుడ్డతో ఒళ్ళంతా తడు ముతూ, తనను తానే అద్దంలో చూసుకుంటూ ఉంది. రఘుకి తనే వెళ్ళి ఆ లంగా బొందు లాగేద్దామా అన్నంత ఆవేశం వచ్చింది. ఒళ్ళు వేడెక్కి ఊపిరి వెచ్చగా రాసాగింది. ఊపిరి బిగబ ట్టాడు– రమణి లేచి నుంచొన్నప్పడు ఆమె లంగా బొందు పీట ముడి పడినట్లయింది. రమణి బొందుతో అవస్థ పడుతోంది. రఘు ఆరాటం ఇంకా పెరిగిపోతోంది. రమణి లైటు వైపుకి తిరిగి, చివరికి ముడి విప్పగలిగింది. లంగా వెంటనే జారి పడింది. ఆమె పిరుదులు మెరిశాయి. రఘు చేతులు తొందరపడుతున్నాయి. వాటిని కసిదీరా ఒడిసి పట్టాలని, ఆ సైకతసీమల్లో దొర్లా లన్న కోరికతో శరీరం వణుకుతోంది, పెదవులు కంపిస్తున్నాయి. కణతలు అదురుతున్నాయి– ఆమె ఇటువైపు తిరుగుతుందేమో తొడలు, కటి భాగం అన్నీ కనబడతాయేమోనని ఆదుర్దా.

క్షణాలు యుగాలుగా గడుస్తున్నాయి. రమణి పౌడరు డబ్బా చేతిలో పట్టుకుని పిరుదులకు రాసుకుంటూంది. రఘు గుండె రెపరెపలాడింది. మెల్లగా రమణి ఇటు తిరిగింది– అబ్బ ఏమి

తొడలు... రఘు కాళ్ళలో నరాలు లాగుతున్నట్టు ఫీలింగు. అతని కళ్ళు స్వర్గ ద్వారం కోసం ఆబగా వెతుకులాడేయి; పౌడరు డబ్బా అడ్డు ఉంది. రఘు తిట్టుకున్నాడు. లోపల ఏదో ప్రవాహానికి అడ్డుకట్ట వేసినట్టుంది. రమణి తొడలకు కూడా పౌడరు రాశాక పౌడరు డబ్బా జారవిడిచింది. రఘు చూపులు ఆ చోటులో అతుక్కుపోయాయి. అత నిలో అగ్నిపర్వతం బద్దలయింది. ఆవేశం కట్టలు తెంచుకుంది. ఆనందం అవధులు దాటింది. గుండె నిండినట్టయింది. మనస్సుకి గొప్ప సంతృప్తి కలిగినట్టయింది. కళ్ళు మూతలు పడ్డాయి. లోపల తెరలు వాలినట్లనిపించింది.

కొద్ది నిమిషాల్లో అతను తేరుకున్నాడు. రమణి మళ్ళీ మంచం ఎక్కి పడుకుని ఉంది. 'ఉస్ ఉస్'లు వినబడడం లేదు. నిద్ర పోతోందేమో వెళ్ళి తన పథకాన్ని అమలు చేస్తే...?

మంచం క్రింద నుండి కదలబోతున్న రఘుకి తన స్థితి హఠాత్తుగా తెలిసి వచ్చింది. ఆమెను లేపినా తను ఆమెను ఇప్పుడు ఏం చేయగలడు? పెద్ద రోమియోలా గోడ దూకి వచ్చి, ఆమెను ఆనందపరచకపోతే నగుబాటు కాదూ! ఈ దశలో ఆమెను లేపి అనుభవించడానికి ప్రయత్నించబోయి చులకన అయ్యేదాని కన్నా, చల్లగా జారుకుని, మళ్ళీ ఎప్పుడైనా రావడం మేలు అనుకున్నాడు.

* * *

వంటింటి తలుపు నెమ్మదిగా వేసిన శబ్దం కాగానే, కనుసన్నలలో అంతా గమనిస్తున్న రమణి చెంగున లేచి వంటింటి గడియ వేసి అట్లకాడ అడ్డంగా పెట్టి, రుబ్బురోలు తలుపుకు పోటీపెట్టి చకచకా బట్టలు వేసుకుని, దేవుడి దగ్గరకు వెళ్ళి దణ్ణం పెట్టుకుంది– 'మాన సంరక్షణార్థం పరాయి మగా డికి ఒళ్ళు చూపించవలసి వచ్చింది. ఈ తప్పు కాయి వెంకట రమణమూర్తీ' అంటూ.

ఇదీ రమణి కథ. మళ్ళీ ఆర్నెల్లకు తి... వచ్చేసరికి రంగనాయకి కనబడింది. ◆



